విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

టీడీపీ కార్యకర్త మృతికి బీఎస్పీ నివాళులు

విశాలాంధ్ర-పామూరు: మండలంలోని పడమర కట్టకింద పల్లి ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త బెజవాడ పెద్ద కాశయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డిలు గ్రామానికి వెళ్లి కాశయ్య పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శలో గుత్తి మహేష్, కావేటి రసూల్, మండ్ల రమణయ్య తదితరులు ఉన్నారు.

లారీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

విశాలాంధ్ర-కొనకనమిట్ల: లారీ ఢీని వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన కొనకన మిట్లలోని పోలీస్‌స్టేషన్ కూతవేటు దూరంలో మార్కాపురం ఒంగోలు ఎన్‌హెచ్ఐ ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. కొనకనమిట్ల గ్రామానికి చెందిన వసంతపురం చిన్న యోగయ్య (74) కోలన్న పంతులు అని కూడా పిలుస్తుంటారు. కొంతకాలం నుంచి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నారు. రోజువారి మాదిరిగానే సోమవారం కూడా ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి పోలీస్ స్టేషన్‌కు కాలినడకన బయలుదేరారు. పోలీస్‌స్టేషన్ సమీపంలోకి వచ్చేసరికి మాచర్ల నుంచి కనిగిరి వైపు సిమెంట్ లోడుతో వస్తున్న లారీ వెనుక వైపునుంచి ఒకసారిగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యోగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మృతుడికి భార్య, ముగ్గురు కుమా ర్తెలు ఒక కుమారుడు ఉన్నారు. యోగయ్య మరణ వార్త తెలుసుకున్న ఏఎస్ఐ గోపాల కృష్ణ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: ఒంగోలు పట్టణంలోని బచ్చల రామయ్య కళ్యాణ మండపం నందు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.ఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం ఉపాధ్యక్షులు మరియు హనుమంతునిపాడు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి కిషోర్, కత్తి తిరుపాలు,జగదాభి కొండమ రాజు,పోలిచర్ల ఇరిమియా, మాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ కూడా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పాస్టర్ వేశపోగు మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండలంలోని హనుమంత పురంలో సోమవారం సీనియర్ పాస్టర్ వేశపోగు బార్నోబాసు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే టీడీపీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాస్టర్ మృత దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. ఎస్.రాజేష్, జుటుకే రాజేష్, జుటికే రోబెన్, జుటికే దేవకిరణ్, జట్టు బోయిన వెంకటేశ్వర్లు, నాగూరి కోటయ్య, జుటికే ఆమోస్, జుటికే సుబ్బయ్య, జుటికే బాబు, జుటికే మార్కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రుణాల మంజూరులో కనిగిరికి ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం: వెనుకబడిన కనిగిరి ప్రాంతంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఎసిఎస్) రుణాలు మంజూరులో ప్రాధా న్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కోరారు. పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో వర్షధారం పై రైతులు ఆధారపడి పంటలు సాగు చేస్తారని వారికి అధికంగా రుణాలు ఇవ్వాలని కోరారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బన్నీకి పువ్వాడి దంపతుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) సోమ వారం ఒంగోలు లోని బచ్చల బాలయ్య కళ్యాణ మండ పంలో పదవి స్వీకారం వేలాది మంది సమక్షంలో చేశారు. ముఖ్య అతిథిగా మంత్రులు పలువురు ఎమ్మెల్యేలు, వైసీపీలోని ముఖ్య నాయకులు హాజరయ్యారు. పామూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షురాలు పువ్వాడి వెంకట సుజాత రాంబాబు దంపతులు ప్రమాణస్వీకారంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేసిన బన్నీకి పుష్పగుచ్ఛంతో అభినందించి శాలువాతో సత్కరించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: పెద్దదోర్నాల్లోని స్థానిక వైయస్సార్ కేపీ కార్యాలయం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్క రించుకొని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అంది అలా చూడాలని తెలియజేశారు. చంటి పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పెద్ద దోర్నాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి, వెలుగు ఏపిఎం,పోలయ్య, సూపర్వైజర్లు భార్గవి, అంజమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఐపీఎస్ ప్రతాప్ రెడ్డిని సన్మానించిన ఎంపీటీసీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు మండల పరిధిలోని హాజీపురం గ్రామానికి చెందిన ఐపీఎస్ ఆఫీసర్ మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డిని సోమవారం ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘ ఉపాధ్యక్షుడు, హనుమంతునిపాడు మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కత్తి కిషోర్, కత్తి తిరుపాలు, జగదాభి కొండంరాజు, ఇరిమియా, మాస్ యాదవ్ పాల్గొన్నారు.

పార్టీని నమ్ముకున్న వారికి తగిన న్యాయం

- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీదే విజయం
- రాష్ట్రమంత్రి ఆదిమూలపు సురేష్
- ఘనంగా పీడీసీసీబీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు: పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఎల్లవేళలా ఉంటుందని రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పీడీసీసీబీ చైర్మన్‌గా ప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పనిచేసే కార్యకర్తలు ఉన్న కుటుంబాలకు వైసీపీలో మేలు జరుగుతూనే ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రసాద్ రెడ్డి కుటుంబంలో రెండు పదవులు వచ్చాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు నమ్ముకొని ముందుకు వెళు తుందని వాలంటీర్లను కాదని పేర్కొన్నారు. 2024లో ప్రభుత్వం ఏర్పాటు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. వలంటీర్లు టీడీపీ జన్మభూమి కమిటీల్లా కాకుండా కేవలం సేవాభావంతో వచ్చిన వారన్నారు. వారి సేవలను ప్రపంచవ్యాప్తంగా కొనియాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము కానీయనన్నారు. బ్యాంక్ అభివృద్ధికి తన సహకారం అందిస్తామన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మరిన్ని బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి బ్యాంకు సేవలను రైతాంగానికి మరింత చేరువ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి తదితరులు ప్రసాద్ రెడ్డిని అభినందించారు. జిల్లాలోని పీడీసీసీబీ డైరెక్టర్లు, వైసీపీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేదల పాలిటి వరం ఆరోగ్యశ్రీ

విశాలాంధ్ర- నాగులుప్పల పాడు: ఆరోగ్య శ్రీ పథకం పేదల పాలిట వరమని ఆరో గ్యశ్రీ ప్రత్యేక అధికారి యాద వుల అశోక్ బాబు అన్నారు. ఆదివారం పలువురు ఆరోగ్య సమస్యల నుండి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కోలుకున్న కుటుంబాలను ఆరోగ్య శ్రీ ప్రత్యేకత అధికారి డాక్టర్ యాదాల అశోక్ పరామర్శించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3000 కు పైగా రోగాలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం పొందవచ్చు అన్నారు. మండలంలోని కనపర్తి గ్రామ పరిధిలోని కుక్కలవారి పాలెం వైసీపీ యువ నాయకులు గోపిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు ఆరోగ్యశ్రీ పథకం మెరుగైన వైద్యం తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను అశోక్ బాబు పరా మర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి మొట్ట మొదటి మేలు చేసిన ఆయనకు గ్రామస్తులు పూలమాలతో ఘనసత్కరించారు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గ్రామ వాలంటర్ అత్తంటి మధుబాబు కాలు నరం ఆపరేషన్ జరిగింది ఆపరేషన్‌కు ఆరోగ్యశ్రీ పథకం రెండుసార్లు రిజెక్ట్ అయినప్పటికీ డాక్టర్ యాదాల అశోక్ బాబు చొరవ తీసుకొని ఆరోగ్యశ్రీ యాక్సెప్ట్ ఏ విధంగా చర్యలు తీసుకున్నారు. వాలంటరీ ఆపరేషన్ అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అతనిని ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట పాలపర్తి ప్రవీణ్, కనుమూరి ఆంజనేయులు, కొమ్ము చిన్న శ్రీనివాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ అధ్వర్యంలో గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: ఆర్డిటి ఆధ్వర్యంలో గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్ జరగడం జరిగింది. ఆర్డిటి గ్రామీణ ప్రాంతాల అమ్మాయిలలో ఉన్న టాలెంట్ను వెలికి తీయడం కోసం ఆర్డిటి స్పోర్ట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. సోమవారం జరిగిన, 100 మీటర్స్,200 మీటర్స్,400 మీటర్స్, రిలే 400 మీటర్స్,లాంగ్ జంప్, షార్ట్ పుట్ ఆటలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆటలు ఆడడానికి దోర్నాల మండలం హై స్కూల్స్ రావడం జరిగింది.మొదటిగా ఈ కార్యక్రమాన్ని ఆర్‌డిటి రీజినల్ డైరెక్టర్ పుష్పలత మరియు దోర్నాల హైస్కూల్ హెచ్‌ఎం నారాయణ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ ఆటల పోటీలకు వై చర్లపల్లి, హై స్కూల్ నుంచి, ఐనముక్కల ఏపీటీ డబ్ల్యూ ఆర్‌ఎస్ స్కూల్ నుంచి, తిమ్మాపురం ఏకలవ్య స్కూల్ నుంచి దోర్నాల కస్తూరిబాయి స్కూల్ నుంచి స్థానికవరం హై స్కూల్ నుండి,రామచంద్ర కోట హై స్కూల్ నుండి,పి ఈ టి లు,మరియు అమ్మాయిలు పాల్గొనడం జరిగింది. ఈ ఆటల పోటీలో మొదటి బహుమతి 400 మీటర్స్, రిలే 400 మీటర్స్ తిమ్మాపురం ఏకలవ్య స్కూల్ అమ్మాయిలు గెలవడం జరిగింది. మరియు లాంగ్ జంప్,మరియు షార్ట్ పుట్, చెర్లోపల్లి హైస్కూల్ అమ్మాయిలు గెలవడం జరిగింది, 100 మీటర్స్ రామచంద్ర కోట హై స్కూల్ నుండి 200 మీటర్స్ స్థానికరం హై స్కూల్ నుండి గెలవడం జరిగింది, వీరంతా మొదటి బహుమతి పొందడం జరిగింది.వీరు అనంతపురం సెంటర్ లెవలో ఈ నెల 26వ తేదీ ఆడాలని సూచించడం జరిగింది.రీజినల్ డైరెక్టర్ చేతుల మీదుగా వీరికి బహుమతులు అందించారు.అలాగే రీజినల్ డైరెక్టర్ పుష్పలత మాట్లాడుతూ ప్రతి పల్లెలో మట్టిలో మాణిక్యాలు ఉంటారు. ఆర్‌డిటి వాళ్లకి అన్ని విధాలుగా ఆదుకుంటూ సహాయ సహకారాలు అందిస్తూ స్పోర్ట్స్ అమ్మాయిలు ఏ మాత్రం తక్కువ కాదు, అని చెప్పడం జరిగింది.అలాగే మన ఆర్‌డిటిలో శిక్షణ తీసుకున్న మహిళా విభాగంలో క్రికెట్ ఆడుతున్న అనుష ఇలాంటి అమ్మాయిలు ఇంకా చాలా చాలానే ఉన్నారు. అందరి టాలెంట్ ని వెలికితీస్తూ ఆర్‌డిటి చదువులను స్పోర్ట్స్‌కు సహకరిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆర్‌డిటి సిబ్బంది దోర్నాల మండల హై హైస్కూల్ పీఈటీలు పాల్గొనడం జరిగింది.

హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ,సంక్షేమ విద్యార్థుల బతుకు మారడం లేదని, తక్షణమే సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు విద్యా ర్థులతో ధర్నా నిర్వహించి, ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా ఇంకా 50% మంది అర్ధాకలితో తలమటిస్తున్నారని, అటువంటి వారిపట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళు అని చెప్పుకునే ప్రభుత్వాలకు పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచవలసిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.. రోజుకు 40 రూపాయలతో మూడు పూట్ల భోజనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.. జైళ్ళల్లో లో ఉండే ఖైదీల కన్నా తక్కువగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెనూ అమలవుతుందన్నారు. తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. అలాగే అనేక హాస్టల్లో వార్డెన్, కుక్, కమాటి వంటమనిషి పోస్టు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలన్నారు. వసతి గృహాలకు సొంత బిల్డింగులు కేటాయించాలన్నారు. నెలలో రెండుసార్లు వైద్యులు హాస్టళ్లకు రావాలన్నారు. హాస్టల్లో మంచినీళ్ళు,, మరుగుదొడ్లు, లాంటి సమస్యలు అనేక ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు జే.వెంకటేష్, ఒంగోలు నగర అధ్యక్షులు వి. కోటి, నాయకులు మహర్షి సురేంద్ర శివ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు వరం

విశాలాంధ్ర-పామూరు: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని పట్టణ రెండో ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని రెండో సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్రనాథ్, సిహెచ్ఓ సురేష్, ఏఎన్ఎం ప్రేమమ్మ, ఆశాలు లావణ్య, సావిత్రి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై దృష్టి పెట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: స్పందనలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "డయల్ యువర్ కలెక్టర్". "స్పందన" కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని కచ్చితంగా పరిష్కరించాలన్నారు. సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. స్పందన అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. మద్రిపూడి మండలం, అయ్యప్పరాజుపాలెం గ్రామం నుంచి జి.రామారావు ఫోన్ 'చేశారు. లోకాయుక్త కేసు పెండింగ్ లో ఉందని, త్వరగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామం నుంచి టి. పెద వెంకయ్య ఫోన్ చేశారు. తమ గ్రామానికి త్రాగు, సాగు నీరు ఇప్పించవలసినదిగా జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పొదిలి మండలం, పొదిలి గ్రామం నుంచి వై.నాగార్జున ఫోన్ చేశారు. తమకు 20 రోజుల నుండి సాగర్ నీరు రావడం లేదని జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, లోకేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గద్దర్‌కు సురేష్ నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: ప్రజా గాయ కుడు గద్దర్‌కు రాష్ట్ర పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ మంత్రి శ్రీ.ఆదిమూలపు సురేష్ ఘన నివాళి అర్పించారు. సోమవారం ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గద్దర్ చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటిం చారు. దోపిడి, సమాజంలోని ఇతర దురా చారాలపై తన గాత్రంతో ప్రజలను చైతన్య పరచిన ప్రజ్ఞాశాలి గద్దర్ అని మంత్రి సురేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరి షత్తు చైర్పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గడపగడప విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల: నేడు గడపగడప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మ ండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్ర మణ్యం కోరారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం రాళ్లపల్లి, వెదుళ్ళ చెరువు, బుధవారం ఇమ్మడి చెరువు, మోటు పల్లి, గురువారం అర్ ఎల్ పురం, ఆర్లీపురం పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని, వైసీపీ కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గ్రంథాలయంలో చేనేత దినోత్సవం

విశాలాంధ్ర-టంగుటూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన రాజు ఆధ్వర్య ములో జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ ఆయుర్వేదం డాక్టర్ ప్రియాంక మరియు స్థానిక హైస్కూల్ తెలుగు టిచ్చర్ రామారావు హాజరయ్యారు. వారు చేనేత అనగా చేతితో ప్రత్తినుండి దారము ఒడికి రాట్నం పై చిక్కు తీసి వుండలు చుట్టి మగ్గంతో వస్త్రాలను నేసేవారి శ్రమ గురించి ఈ తరం విద్యార్థులకు వివరముగా అర్ధమై నట్లుగా ప్రసంగించారు. హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు టంగుటూరు గ్రామ పెద్దలు విరివిగా హాజరైనారు. అనంతరం బిస్కెట్స్ స్వీట్స్ పంచటం జరిగినది.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు వైద్యాధికారులు డాక్టర్ మాధవీలత, డాక్టర్ నాగార్జున లు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నీటి వ్యాధులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒంగోలు ఎంపీహెచ్ఓ డాక్టర్ డి శ్రీనివాసరావు స్థానిక వైద్యాధికారి డాక్టర్ పి పృధ్వీరాజ్, సీహెచ్ఓ హబీబ్ ఖాన్, ఎంపీహెచ్ఏఎంటీ కాశీ విశ్వనాథరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. "గో గ్రీన్" కార్యక్రమంలో భాగంగా నెడాక్యాప్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బ్యాటరీతో నడిచే ద్విచక్ర వాహనాలు, కారుల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం ద్విచక్ర వాహనాన్ని, కారును స్వయంగా కలెక్టరే నడిపి వాటి పనితీరును పరిశీలిం చారు. పెట్రోలు, డీజిల్ తో నడిచే ఇతర సంప్రదాయ వాహనాలతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వలన శబ్దకాలుష్యాన్ని, వాయుకాలుష్యాన్ని నివారించవచ్చని కలెక్టర్ చెప్పారు. కిలో మీటరుకు అవసరమయ్యే ఇంధన ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందన్నారు. వివిధ శాఖలలో కూడా పూర్తిగా ఎలక్ట్రిక్ ప్రభుత్వ వాహనాలనే వినియోగిం చాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెడ్ క్యాప్ ద్వారా ఈ.ఎం.ఐ. పద్ధతిలో డీలర్ల నుంచి వీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐదేళ్ల పాటు ఈ.ఎం.ఐ. చెల్లించిన తరువాత ఆయా వాహనాలు పూర్తిగా ఆ శాఖల సొంతమవుతాయని వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు కూడా లిథియం బ్యాటరీల స్థానంలో మరింత సామర్థ్యం కలిగిన సోడియం బ్యాటరీలను తయారు చేయడంపై దృష్టి పెట్టాయన్నారు.

గద్దర్‌కు ప్రజాసంఘాల నేతల నివాళి

విశాలాంధ్ర-పామూరు: ప్రజా ఉద్యమకారుడు, ప్రజా కవి,ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక, తన పాటలతో తెలంగాణ,ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రాలలో ప్రజా ఉద్యమాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వాలను గడగడలాడించిన విప్లవ ధ్రువతార గద్దర్ కన్నుమూత యావత్ భారతదేశా కార్మిక, కర్షక, దళిత బహుజన సబ్బండ వర్గాల వారికి తీరని లోటు అని ఎస్టీ ,ఎస్సీ ,బిసి,మైనారిటీ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎస్ కె.నాయబ్ రసూల్ ,సామాజిక కార్యకర్త జొన్నలగడ్డ. గోవిందయ్య అన్నారు. సోమవారం సీఎస్‌పురం రోడ్‌లో స్వయంకృషి సేవాసంస్థ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు కొట్టే రవీంద్ర, టి. వెంకటేశ్వర్లు, ఎస్టీ సంఘ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు , కాంద్రాతి నారాయణ, బీసీ సంఘ నాయకులు పోలేపల్లి బాల సిద్దయ్య, బొబ్బూరి రాజేష్, హరియూరం ఏడుకొండలు, సయ్యద్ జిలానీ, దళిత బహుజన రాష్ట్ర అధ్యక్షులు గంధం భాస్కర్, గంధం బాబు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1111 / 2019

Between :
UCO BANK, Ongole Branch,Ongole, Rep. by its Manager ...Applicant
And
M/s.Apple Ice Industry,Rep. by its Prop. Dasari Kalyani& Others. ...Defendants

To:
D-1:M/s. Apple Ice Industry,Rep. by its Prop. Dasari Kalyani, R/o.S.No.591/2, Alluru Village, Kolhapatnam Mandal, Prakasam Dist.,
D-2:Dasari Kalyani, W/o. Srinivasa Rao,R/o. Dr.No.2-20, Pernamitta Post, S.N. Padu Mandal, Prakasam Dist.- 523 225.
D-3: Dasari Srinavasa Rao, S/o. Subba Rao,R/o. Dr.No.2-20,SC Colony, Pernamitta Post, Prakasam Dist -523 225.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **10-08-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం:84/2022 ఇన్ ఓ.యస్.నెం : 33/2022

బిట్వీన్ :
వడకొప్పుల శ్రీనివాసరావు - పిటీషనరు/వాది
వర్సెస్
జాజమ్ శ్రీను - రెస్పాండెంటు/ప్రతివాది టు,
జాజం శ్రీను, తండ్రినాగేశ్వరరావు ఆర్/ఓ. డోర్‌నెం :2-320, సందువారిపాలెం, హెచ్/ఓ. దర్శిపోస్టు, దర్శిమండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబరు దావాలోని **ఐ.ఏ.నెం:84/2022** పిటీషనులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారుమీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డర్ ప్రకారము మీకు **ది.30-08-2023 ఉ.గం॥10.30ని॥లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును, లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది : 30-08-2023
(శ్రీకోర్టు వారి అనుమతితో)

జి.టి.శివశర్మ
పిటిషనరు/వాదితరపు అడ్వకేట్
దర్శి, ప్రకాశంజిల్లా, సెల్ :9440844327.

గిద్దలూరులో 9 నుంచి యోగ శిక్షణ

విశాలాంధ్ర-గిద్దలూరు: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వ ర్యంలో గిద్దలూరులోని శ్రీశ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమమునందు 9 నుండి 14 వరకు ఉదయం 5:15 నుండి 7:45 వరకు ఆనందో త్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పాన్ ఇండియా లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్ ఉన్న అన్ని ప్రాంతాల్లో కూడా హ్యాపీనెస్ ప్రోగ్రాం ఆనందమయ యోగా శిక్షణ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా గిద్దలూరులో కూడా ఏర్పాటు చేస్తున్నా మని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్ పాలుగుల్ల పురుషోత్తం రెడ్డి, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి ఆరోగ్యవంతమైన శరీరము ఒత్తిడి లేని జీవితము ఒత్తిడిని అధిగమించి ఆనందంగా జీవించే ప్రక్రియ అపారమైన జ్ఞానము సుదర్శన క్రియ నేర్పిస్తారన్నారు. శిక్షణలో పాల్గొనదలచిన వారు ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ 94419 32390, 9959394824 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉద్యమంలో కార్మిక సంఘాల భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-ఒంగోలు: కేంద్రం అవలంబిస్తున్న రైతు ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న కలెక్టరేట్ వద్ద క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పోరేట్ పేరుతో నిర్వహించే ఉద్యమంలో రైతు సంఘాలతో పాటుగా కార్మిక సంఘాలు భాగస్వామ్యం కావాలని సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక ఆచార్య రంగా భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కార్మిక సంఘాలతో క్విట్ కార్పోరేట్ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులు, కార్మికులు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాలను కార్పోరేట్లకు దారాదత్తం చేయటాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులు పండించిన పంటకు స్వామినాథన్ సిఫార్సు మేరకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటుగా దానికి చట్టబద్ధత కల్పించాలని,కార్మికులు వందల సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను తిరగి సాధించుకునేందుకు, 44 కార్మక చట్టాలను, 4 లేబర్ కోడ్‌లు గా మార్చటాన్ని నిరసిస్తూ ఆగస్టు 15న ఒంగోలులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో వివిధ కళా సంస్థలకు చెందిన రైతాంగ కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు కూడా ప్రజలు విరివిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. అలాగే మండల కేంద్రాలలోని రైతులు, కార్మికులు ఈ కార్యక్రమాలను ఈనెల 9 నుంచి 15 లోపు జరపాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎఐటియుజి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్‌లు, సిఐటియు నాయకులు జి శ్రీనివాసులు ఈ కార్యక్రమ జయప్రదానికి తమ వంతు సహకారమందిస్తామన్నారు. ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మోహన్, ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎంఎస్ సాయి లు ఫోన్‌లో తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఇయు నాయకులు ఎస్ పోలేరయ్య, కల్లూరి లక్ష్మయ్య, ఎ యానాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో రైతే రాజు

విశాలాంధ్ర-కనిగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రైతే రాజుగా పరిపాలన సాగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఒంగోలు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతమని, జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం కరువు పీడిత ప్రాంతమని అన్నారు. ఈ కరువు పీడిత ప్రాంతంలో రైతులు వేసిన పంటకు సరైన ధరలు రాక పంట సరిగా పండక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న మాట వాస్తవం అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గ నికి చెందిన వ్యక్తికి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా కనిగిరి నియోజకవర్గంలో మేలు చేకూరుతుందన్నారు. పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై ఎమ్ ప్రసాద్‌రెడ్డి కనిగిరి నియోజకవర్గం రైతులకు రుణాల అవకాశాన్ని మెండుగా కల్పించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వెనుకబడిన ప్రాంతం నుంచి సహకార బ్యాంకు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

బన్నీ ప్రమాణ స్వీకారానికి భారీగా వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కనిగిరి: పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న వై ఎమ్ ప్రసాద్ రెడ్డి (బన్నీ)ప్రమాణ స్వీకారానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలినారు. ఎంజీఆర్ అపార్ట్మెంట్ నుండి కార్ల ర్యాలీతో భారీగా తరలినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి,వాకమళ్ళ రాజశేఖర్ రెడ్డి, సైతం శివారెడ్డి, తమ్మినేని భాస్కర్ రెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య ,కరిముల్లా, రవీంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మంచి మన కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవ సాంస్కృతిక ఉద్యమం సాగించడమే గద్దర్‌కు నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజాయుద్ధ నౌక, విప్లవ సాంస్కృతిక సేనాని, అలుపెరుగని విప్లవ యోధుడు కామ్రేడ్ గద్దర్ తేది 06.08.2023 న మరణించారు. కామ్రేడ్ గద్దర్ సంతాప కార్యక్రమం ఒంగోలు లోని మంచిపుస్తకం షాపు దగ్గర ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలు వేసి ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి చావలి సుధాకర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పీడిత, తాడిత, విప్లవ ప్రజా ఉద్యమాలకు అండగా తన ఆట, పాట, మాట ద్వారా సాంస్కృతిక విప్లవోద్యమానికి కొత్తవరవడి సృష్టించారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, శ్రామిక జన విముక్తి కోసం మరియు దళితులపై కులవివక్షత, అసమానతలు, మారణకాండ లకు వ్యతిరేకంగా అదేవిధంగా స్త్రీలపై అత్యాచారాలు ఇలా అన్ని వర్గాల పోరాటాలకు తన గళం ద్వారా మద్దతు అందించారని అన్నారు. ప్రజాయుద్ధ నేత, సాంస్కృతిక విప్లవోద్యమ సేనాని అలుపెరుగని విప్లవ శ్రామికుడు కామ్రేడ్ గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. దోపిడి అసమానతలు వున్నంత వరకు విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించటమే గద్దర్ కి నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు మేడికొండ జార్జి, విప్లవ కమ్యూనిస్టుపార్టీ నాయకులు కొంగర నరసింహం, ప్రముఖ కవి రచయిత మొగిలి దేవప్రసాద్, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, రచయిత రెబ్బవరపు ఉదయ్, సీనియర్ కమ్యూనిస్టు లింగా వెంకటేశ్వర్లు అరుణోదయ రాష్ట్ర నాయకులు సామేలు, కార్మిక నాయకులు వీ శివరావు, జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్, ప్రజాసామికవాదులు ఆవుల సుబ్రమణ్యం, రెడ్ స్టార్ జిల్లా నాయకులు పిన్నిక శ్రీను, పోరాట సమితి నాయకులు నరసింహారావు సుబ్బారావు పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, పౌర హక్కుల సంగం నాయకులు క్రాంతి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బి. రామ్మోహన్ రెడ్డి మిట్టసల బెంజి మెన్, బాబు తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నరసం కవితోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (న ర సం) ఈ నెల 12 వ తేదీ శనివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో "వనితా వనం - కవితా సౌరభం" శీర్షికన శతాధిక కవయిత్రుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం నరసం కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖ కవయిత్రులు డాక్టర్ కొలకలూరి ఆశాజ్యోతి (నల్లూరి రాజ్యలక్ష్మి స్మారక పురస్కారం), డాక్టర్ ఎస్.మస్తానమ్మ(జంగం రోశమ్మ స్మారక పురస్కారం) మందరపు హైమావతి (వల్లభుని సీతాదేవి స్మారక పురస్కారం)తోనూ,కె.సుబ్బలక్ష్మమ్మ ,చివుకుల శ్రీలక్ష్మిను నరసం ప్రత్యేక పురస్కారాలతోనూ సన్మానించనున్నట్లు అరుణ తెలియజేశారు.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి కుప్పిలి పద్మ , వాడ్రేవు వీరలక్ష్మీదేవి, డాక్టర్ జి.వి.పూర్ణచంద్, గుత్తికొండ సుబ్బారావు గారు, భూసురపల్లి వెంకటేశ్వరరావు,డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ చిన్న లక్ష్మీ కళావతి,డాక్టర్ పాతూరి అన్నపూర్ణ , మున్నంగి రాజకుమారి, డాక్టర్ దండెబోయిన పార్వతి,నూకతోటి శరత్ బాబు, నాగభైరవ ఆదినారాయణ,తరపట్ల సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమంలో 130 మందికి పైగా కవయిత్రులు తమ కవితా గానం తో అలరించనున్నారు. ఈ సభలో శ్రీ సున్నా అంజారావు రాసిన స్త్రీ నిరుక్తం గ్రంథావిష్కరణ ఉంటుందని తెలిపారు.

మహిళలకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసం ఉపాధ్యక్షురాలు శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మారేపల్లి సూర్యకుమారి,కత్తి కృపావరం, ఝాన్సీ దుర్గ,బీరం అరుణ ,కె.శాంతిలత తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు: పట్టణానికి చెందిన బీసీ సీనియర్ నాయకులు ఒబిలిబోయిన వెంకటయ్యను బీసీ కులాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి ప్రమాణ పత్రాన్ని సోమవారం ఒంగోలులోని యాదవ జేఏసీ కార్యాలయంలో బీసీ కులాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓ వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీల సమస్యలను పరిష్కరించుటకు అందుబాటులో ఉంటానని, బీసీల అభివృద్ధి తన లక్ష్యమని తెలియజేస్తూ తన మీద నమ్మకంతో ఈ పదవి ప్రమాణ పత్రాన్ని అందజేసిన మిర్యం శ్రీనివాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ జిల్లాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఓ వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ ప్రజలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

కరాటే విద్యార్థినికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గిద్దలూరు: స్థానిక జీవన జ్యోతి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న షేక్ రహిమ విద్యార్థికి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మహమ్మద్ రఫీ రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఆదివారం డాక్టర్ రఫీ తల్లి విద్యార్థినికి అందజేశారు. స్థానిక విక్టరీ షోటోఖాన్ డోజో విశ్వభారతి స్కూల్ గ్రౌండ్ కరాటే మాస్టర్ బూతరాజు శ్రీనివాస్ దగ్గర ఈ విద్యార్థిని కరాటే శిక్షణ పొందుతుంది. నేషనల్ కరాటే పోటీలకు పోటీలకు సెలక్ట్ అయిన విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించాలని వైసీపీ యువ నాయకులు షేక్ ఖాజా, కరాటే మాస్టర్ శ్రీనివాస్ వైద్యుని కోరారు. పేద విద్యార్థిని నేషనల్ కరాటే పోటీలకు సెలక్ట్ కావడం అభినందనీయమని ఇంకా విద్యార్థినికి తగిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని డాక్టర్ రఫీ తెలియజేశారు.

రాజుపాలెంలో పోష్టకాహార కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం యస్సీ అంగన్వాడీ కేంద్రంలో పోష్టిక ఆహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అంగన్వాడీ కార్య కర్త కొండమ్మ ఆధ్వర్యంలో సర్పంచ్ కృపవతి చేతుల మీదుగా అందించడం జరిగింది. ముందుగా రాజుపాలెం యస్సీ అంగన్వాడీ కేం ద్రంలో నమోదు అయిన ప్రతి తల్లికి ఈ కిట్ అందించడం జరిగింది. ఈసందర్భంగా రాజుపాలెం యం యల్ హెచ్ పి జయంతి మాట్లాడుతూ ఈ పోష్టికా ఆహార పదార్థాల కిట్లో 3 కేజీల బియ్యం,కేజీ కందిపప్పు,నూనె అరకేజి ఇస్తామన్నారు. ఈ నెల నుండి ప్రతి తల్లికీ పంపిణీ చేస్తారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పదకాన్ని ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ జయంతి, ఆశా వసుంధర, అంగన్వాడీ హెల్పార్ రూతు తల్లులు పాల్గొన్నారు.

పర్యావరణానికి మొక్కలు దోహదం

విశాలాంధ్ర-ముండ్లమూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి నట్టయితే పర్యావరణ పరి రక్షణకు దోహదపడతాయని టిడిపి ప్రకాశం మాజీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో సోమ వారం గుద్దేటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో చెట్లు తగ్గిపోతున్నాయని అందువల్ల వర్షాలు సకాలంలో కురవడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, గురవయ్య, సుబ్బారావు, ఏరేసి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లల చదువుకు తోడ్పాటునందించాలి

విశాలాంధ్ర-ఒంగోలు: విద్యా హక్కు చట్టాన్ని అనుసరించి జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో చదువుకు తోడ్పాటు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్టు ఫోరం, ఒంగోలు డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనేకమంది పేద జర్నలిస్టులు వారి పిల్లలకు ఫీజులు కట్టలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, విద్యా హక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో, ఫీజు రాయితీ ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని వారు కలెక్టర్ కు విన్నవించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి వి.వి. సుబ్బారావుకు తదనగుణంగా చర్యలు చేపట్టమని ఆదేశించారు. అనంతరం ఫోరం ప్రతినిధులు డి ఈవో సుబ్బారావుని కలిసి సత్వరం చర్యలు చేపట్టి పేద జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు డాక్టర్ నూకతోటి రవికుమార్, బొడ్డు శ్రీనివాసరావు, పైనం సురేంద్ర, ఉబ్బా అశోక్,తెలగతోటి భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: మన్నికకు, మన సంప్రదాయానికి ప్రతి రూపమైన చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాతతో కలిసి ఆయన ప్రారంభించారు. అందులోని వస్త్రాలను పరిశీలించారు. దేశంలో వ్యవసాయరంగం తరువాత చేనేత రంగంలోనే అత్యధికంగా ఉపాధి లభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో కనిగిరి, బేస్తవారిపేట, చీమకుర్తి, కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల గ్రామాలలో చేనేతకారులు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. నాణ్యమైన లుంగీలు, చీరలు, డ్రస్ మెటీరియల్స్, టవల్స్, దుప్పట్లను తయారు చేస్తున్నట్లు తెలిపారు. జాకార్డ్ చీరలను కూడా తయారు చేసే విధంగా కార్మికులకు శిక్షణ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈతముక్కల, కనిగిరి, బేస్తవారిపేటలో కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని తెలిపారు. చేనేతను లాభసాటిగా మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రమోట్ చేయడానికి కలెక్టరేట్లో శాశ్వత ప్రాతిపదికన ఒక స్టాల్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. మేయర్ మాట్లాడుతూ చేనేత రంగం ప్రాముఖ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం, వై.ఎస్.ఆర్. చేనేత పెన్షన్ కానుక పథకాల ద్వారా చేనేత కారుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. చేనేత వస్త్రాల నాణ్యత, వీటిని ధరించడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేలా చేపట్టిన ర్యాలీని ఈ సందర్భంగా కలెక్టర్, మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ట్రైలర్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్ పర్సన్ షేక్ సుభాన్ బీ, చేనేత జౌళి శాఖ ఆర్.డి.డి. భీమయ్య, సహాయ సంచాలకులు బి.ఉదయ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాస్టర్లకు జీతాల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌లో పనిచేస్తున్న చర్చి సేవకులకు పాస్టర్లకు సోమవారం దోర్నాలలోని తెలుగు బాప్టిస్ట్ కార్యాలయంలో తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ జాన్ బాబు, ఫీల్డ్‌లో పనిచేస్తున్న పాస్టర్లకు జీతాలు అందజేశారు. 30 మంది పాస్టర్లకు రూ.2వేలు చొప్పున రూ.6వేలు అందజేశారు. మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.జాన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బి.జాన్,ట్రెజరర్ ఎం జార్జి బాబు, సెక్రటరీ లాజరస్ జీసీ మెంబర్ కె స్టీఫెన్ కరస్పాండెంట్ డిఎల్ ప్రసాద్ రికార్డింగ్ సెక్రటరీ వై.జాన్ మరియు ఇసి మెంబర్లు పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీ సమావేశం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: టీఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం 9న ఉదయం 10 గంటలకు మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాల యంలో జరుగుతుందని ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య తెలిపారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలోని, ఏడు నియోజకవర్గాల టీఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీ నాయకులు, ఏడు నియోజకవర్గాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, హాజరై సమావేశం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పంచాయతీ రెండో వార్డుకు ఉప ఎన్నిక

విశాలాంధ్ర-కురిచేడు: మండలములోని పడమర వీరాయపాలెం గ్రామపంచాయతీలో రెండవ వార్డుకు ఉప ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీవో వసంత రాయ నాయక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుండి పదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది అని 11న స్క్రూటినీ 14న ఉపసంహారణ అదే తేదీ మూడు గంటల నుండి పోటీలో ఉన్న అభ్యర్థులను లిస్టు ప్రకటన 19న ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు పోలింగ్ జరుపుట రెండు గంటల నుండి ఓట్లు లెక్కింపు జరుగుతాయని ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

విశాలాంధ్ర-పామూరు: తల్లి ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని మండల విద్యాధికారిని జి కరుణకుమారి అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వమును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి కరుణ కుమారి మాట్లాడుతూ బాలింతలు శిశువుకు ముర్రు పాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఐసీడీఎస్ పామూరు సెక్టార్ సూపర్వైజర్ జీ పద్మజా అన్నారు. బాలింతలు అపోహలు వదిలి ప్రసవం అయిన వెంటనే శిశువుకు ముర్రు పాలు పట్టించడం వల్ల శిశువు అనారోగ్యాలను తట్టుకోగలుగుతుందని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ గర్భవతులు బాలింతలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లీ పిల్లల పోషణ పెంపు చర్యలపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: దేశంలో పోషకాహార లోప సమస్యలను అధిగమించుటకు ప్రభుత్వం అమలుచేయుచున్న జాతీయ పోషణ మిషన్ / పోషాన్ అభియాన్ పథక విశిష్ట లక్షణాలు, అమలు తీరు, ప్రాంతాలు, కేటాయించిన నిధులు, సాధించిన విజయాలు మరియు పథక పర్యవేక్షణ ఏజన్సీ గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిగారు ప్రశ్నించారు. దీనికి కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖామంత్రి స్మృతి జుబిన్ ఇరానీ సమాధానమిస్తూ దేశంలోని 6 సంవత్సరాల పిల్లలు, కౌమార దశ బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లుల పోషకాహార లోప సమస్యలధిగమించి వారి పోషక స్థితి అభివృద్ధిపరచుటకు 2018 లో కేంద్రం పోషాన్ అభియాన్/జాతీయ పోషణ మిషన్ ప్రారంభించినదని మరియు సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వ శాఖల సహకారం, నిర్వహణ సామర్థ్య నిర్మాణం మరియు ప్రజల భాగస్వామ్యం - ఈ 4 ప్రధాన భాగాలు పోషకాహార లోపాన్ని అరికట్టే ప్రయత్నం చేస్తాయని తెలిపారు. అంగన్వాడి సేవలు క్రింద నున్న అనుబంధ పోషణ కార్యక్రమం, పోషాన్ అభియాన్ మరియు కౌమార దశ బాలికలు పథకాలను సాక్షాన్ అంగన్వాడి అండ్ పోశాన్ (మిషన్ పోశాన్ 2.0) గా ఒకటిగా చేర్చడం జరిగిందని మరియు ఆరోగ్యం, క్షేమం మరియు రోగ నిరోధక శక్తి పెంపుదలకు ఈ మిషన్ పాటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గనిర్దేశాల ప్రకారం, ఈ పథకం అమలుకు సంబందించిన అన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %--% పోషణ కమిటీ, జిల్లా అధికారులు - పోషణ కమిటీ పర్యవేక్షిస్తారని, మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు నియమించిన ఉద్యోగులతో సరుకుల పంపిణీ తదితర అన్ని పనులు నిర్వహిస్తారని తెలిపారు. 2020-21 నుండి 2022-23 వరకు ఈ పథకం క్రింద కేంద్రం అన్ని రాష్ట్రాలకు రూ.68,667.14 లక్షలు విడుదల చేయగా, ఆంధ్రప్రదేశ్ కు రూ.3,597.40 లక్షలు విడుదలయినవని, అన్ని రాష్ట్రాలలో 13.9 లక్షల అంగన్వాడి కేంద్రాల క్రింద 10.33 కోట్ల లబ్ధిదారుల నమోదయ్యారని, సమర్థవంతంగా అమలు చేయడం వలన జూన్ 2023 నాటికి కేవలం తక్కువ బరువుతో 19 శాతం పిల్లలు మరియు లోపభూయిస్తతో 7 శాతం పిల్లలు మాత్రమే వున్నారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ఘనంగా బుజ్జి పుట్టినరోజు



విశాలాంధ్ర-సీఎస్‌పురం: వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కోవిలంపాడు సర్పంచి షేక్ బుజ్జి జన్మదిన వేడుకలు సోమవారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా వైసీపీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసులు నివాసంలో కేక్ కట్‌చేసి బుజ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల వేసి శాలువాతో గొర్రెపాటి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొర్రెపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ బుజ్జి తన మంచి మిత్రుడని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యంగా ఉండాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ప్రభు త్వంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. వైసీపీ నేతలు గోను చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ కాశింపీరా, కోవిలంపాడు సచివాలయ కన్వీనర్ జాన్ బాబు, మహబుబ్‌బాషా, ఖాదర్‌బాషా, కె అంకయ్య, గొర్రెపాటి శ్రీనివాసులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

విశాలాంధ్ర-సీఎస్‌పురం: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్య మని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ముగింపు సందర్భంగా స్థానిక వడ్డెపాలెం అంగన్‌వాడీ పాఠ శాలలో సమావేశం నిర్వహిం చారు. అమ్మ అనే పదంలో ఆప్యాయత, అనురాగం, మురిపం అనే సుగుణాలు ఉన్నవని అలాంటి అమ్మపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కడుపులో ఉన్న తొమ్మిది నెలల బిడ్డకు కావాల్సిన ఆహారాన్ని తల్లి సమకూరుస్తుందని, పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు బిడ్డకు ఆహారంగా అందిస్తుందని అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

లైన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్‌గా బాషా

విశాలాంధ్ర-ఒంగోలు: బ్రిలియంట్ కంప్యూటర్ అధినేత న్యాయమతుల్లా భాష లైన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్‌గా ప్రస్తుత లయన్స్ డిస్ట్రిక్ట్ 2023-24 గవర్నర్ కృపానందం ఎంపికచేశారు. గుంటూరు లోని బివిఆర్ ఫంక్షన్ హాల్ జరిగిన డిస్ట్రిక్ 316 హెచ్ 2021-22 అవార్డ్స్ ఫంక్షన్ ను ఆనాటి జిల్లా గవర్నర్ లయన్ విజయచంద్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు జడ్జి చేతుల మీదగా అవార్డ్ ప్రదానం చేయటం జరిగినది. లైన్స్ ఒంగోలు జోన్ చైర్మన్ గా విశిష్ట సేవలు అందించినందుకు గాను నియమతుల్లా భాష హైకోర్టు జడ్జి కే. మన్మధ రావు చేతుల మీదుగా ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో మంచి తృప్తి ఉంటుందని, అందులో లభించే తృప్తి మరి ఏ అంశం లోను కనిపించదన్నారు. బ్రిలియంట్ కంప్యూటర్ అధినేతగా పాతికేళ్లకు పైగా వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగలిగేమని, ప్రస్తుతం లయన్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల కొనసాగింపుకు తనకు లభించిన అవార్డు పట్ల సంతోషంగా ఉందన్నారు.

నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర-పీసీపల్లి: మండలంలోని పెద అలవలపాడు పంచాయతీలో 1 వవార్డు, పెదఇర్లపాడు పంచాయతీలో 4 వ వార్డు, గుంటుపల్లి పంచాయతీలో 3 వ వార్డులకు నేటి నుండి నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. 9న నామినేషన్లు స్వీకరణ, 11న పరిశీలన, 14 ఉపసంహారణ అదే రోజు 3 గంటలకు జాబితా ప్రకటన అనంతరం 19 ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ అదే రోజు సాయంత్రం ఫలితాలు ఉంటాయని తెలియజేశారు.